
## కథ



తెల్లవారినా ఇంకా నిద్ర లేవని రఘుని లేపుతూ భార్య జానకి ''స్వామీ మిమ్మల్నే! ఏమిటి ఈ ఆలస్యం? వేగిరమే లెండు'' అన్నది. ఈ క్రొత్త భాషకు ఆశ్చర్యపోతూ నిద్రలేచిన రఘు ''ఏమిటి జానూ! ఉదయాన్నే తమాషాగా మాట్లాడుతున్నావు'' అడిగాడు. ''పరిహాసము నేను కాదు మీరు చేయుచున్నారు. అక్కడ శివుని విల్లు సిద్ధముగా ఉన్నది మీరు మాత్రము కాలయాపన చేయు చుంటిరి, త్వరితగతిన ఆ విల్లు విరుపుము, నేను పూల మాల వేసెదను'' అన్నది టవల్ ఒకటి మాల రూపంలో మెలి తిప్పి పట్టుకొని...

# జానకి అసలు సీతగా మారిన వేళ

భీమరాజు వెంకట రమణ

"శివుని విల్లా! ఎక్కడ. అడిగాడు రఘు. "అదిగో అచ్చట" చూపింది జానకి. "అది విల్లుకాదే బూజుకర్ర, నీకేమైనా మతి పోయిందా ప్రొద్దున్నే పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నావ్? కాస్త చిరకుగా అన్నాడు రఘు. "స్వామీ! ఏమిటి ఆ అసందర్భ ప్రేలాపన? నేను చెప్పునది మీకు అవగతము అగుటలేదా? అని ఆవేశపడింది జానకి. కళ్ళు ఎర్రగా ఉన్నాయి. "అది కాదు జానూ" అని చెయ్యిపట్టుకోబోయాడు రఘు. "వలదు అది అంతయూ విల్లువిరిచిన తరువాతే" సీరియస్‌గా ముఖం పెట్టింది. రఘుకి ఆశ్చర్యం కలిగింది. జానకి ఎప్పుడూ ఈ విధంగా ప్రవర్తించదు. జోక్ వేసినా ఒకటి రెండు మాటలే కానీ ఇవాళ ఏదో తేడాగా ఉంది. మనిషి చాలా వింతగా ప్రవర్తిస్తున్నది. ఇప్పుడు ఏమి చెయ్యాలి అనుకుంటుండగా "ఏమి స్వామి ఇంకా కాలయాపన? మీరు విల్లు విరవలేరా? అడిగింది జానకి. చేసేది లేక ఇంకా ఆలస్యం చేస్తే ఏమౌతుందో అని భయపడి, చిన్నగా వెళ్ళి ఆ బూజు కర్రను రెండుగా విరిచాడు. వెంటనే జానకి వచ్చి ఆ టవల్ మెళ్ళో వేసి సిగ్గుపడుతూ ప్రక్కన నిలుచుంది.

రఘుకి ఏమి జరుగుతున్నదో అర్థం కావడం లేదు. అలా కాసేపు ఇద్దరూ నిలుచున్న తరువాత "నాథా! మీరు జలకమాడి రండు! నేను ఫలహారము సిద్ధము చేసెదను" అని లోపలకు వెళ్ళింది జానకి. హమ్మయ్య! అనుకొని బాత్‌రూంకి వెళ్ళి తయారై వచ్చాడు రఘు. స్నానం చేస్తున్నంతసేపూ ఈ వింత ప్రవర్తన గురించి ఆలోచించాడు. " స్వామీ ఫలహారములు సిద్ధముగా ఉన్నవి రండు! " అని డైనింగ్ టేబుల్ ప్రక్కన నిలుచున్నది జానకి. రఘు వెళ్ళి టేబుల్ ముందు కూర్చొని చూసే సరికి రెండు ఆలుగడ్డలు, రెండు టమోటాలు ఉన్నాయి ప్లేట్లో. "ఆరగించండి స్వామి" అన్నది జానకి న్యూస్ పేపరుతో విసురుతూ. రఘు అవి ఎలా తినాలో అర్థం కాక ఆలోచిస్తున్నాడు "ఏమిటి స్వామి? పరధ్యానం! ఆరగించండి" అన్నది జానకి న్యూస్ పేపరుతో విసురుతూ. రఘు అవి ఎలా తినాలో అర్థం కాక ఆలోచిస్తున్నాడు. "ఏమిటి స్వామి? పరధ్యానం! ఆరగించండి" అన్నది కాస్త కళ్ళెర్ర జేస్తూ. చేసేది లేక బలవంతంగా పచ్చి ఆలుగడ్డలు, టమోటాలు తినేసాడు రఘు. "మరిది లక్ష్మణ్ ఎక్కడికి వెళ్ళినాడు" అడిగింది జానకి. బహుశ తన దగ్గర ఉండి చదువుకుంటున్న తమ్ముడు రమేష్ గురించి అని ఊహించి "పాల పేకెట్ తీసుకురావడానికి వెళ్ళాడు" చెప్పాడు రఘు. అంతలోనే అక్కడకు రమేష్ పాలపేకెట్‌తో వచ్చాడు. దాన్ని కట్ చేసి గ్లాసులో పోసి రఘుకి ఇస్తూ "క్షీరము సేవించండి" అన్నది. పచ్చిపాలు అతి కష్టం మీద త్రాగి ఫోన్ దగ్గరకు పరిగెత్తాడు రఘు.

ప్రక్క ఊర్లో ఉన్న నాన్నను వెంటనే రావలసినదిగా ఫోనులో చెప్పి తరువాత తన స్నేహితుడు డాక్టరు అయిన మహర్షికి ఫోన్ చేసి ఉదయం నుంచి జరిగిన కథంతా చెప్పాడు. దానికి మహర్షి " భయపడకురా రఘు! ఇదొక విచిత్రమైన మానసిక స్థితి. భయపడనవసరం లేదు. పూజలు వ్రతాలు మరీ విపరీతంగా శక్తికి మించి చేస్తే ఇలా అయిపోయి ఏదో ఒక పౌరాణిక పాత్రలో తమను ఊహించుకుంటుంటారు. నీవు చెప్పినదానిని బట్టి ఆమె ఇప్పుడు ఎలారా? నేనేం చెయ్యాలి?" అడిగాడు బెంగగా.

" ఏమీ ఫరవాలేదు. ఆమెకు తగ్గట్లు నడుచుకో. ఆమె తనకు కావలసిన వాళ్ళను ఎంచుకొని అవసరమైన పాత్రలలోకి మలుచుకుంటుంది. కాకపోతే చెప్పినట్లు చెయ్యకపోతే కాస్త ఉద్రేకం వస్తుంది. ఆమె అన్వయించుకున్న కథ ముగిసే సరికి అంతా చక్కబడుతుంది. మనం ఆమెకు తగినట్టు నడుచుకొని ఈ స్థితిలో నుండి సాధ్యమైనంత త్వరగా బయట పడేట్లు చూడాలి, సో డోంట్ వర్రీ నేను ఉన్నాగా" అన్నాడు మహర్షి.

మధ్యాహ్నం అయ్యేసరికి రఘు నాన్న పరంధామయ్య వచ్చాడు ఆతృతగా. ఆయన్ను చూడగానే జానకి "మామాశ్రీ మీరు మావద్దకు ఈ సమయమున వచ్చితిరి విచిత్రముగా నున్నది. భరతుడు కదా రావలయును పాదుకలు కొరకు? ఏది ఏమైననూ మిక్కిలి సంతోషము. మీరునూ స్నానాదులు కానిచ్చిరండు ఫలహారము ఏర్పరిచెదను" అని వంటింట్లోకి వెళ్ళింది. అయోమయంగా ముఖం పెట్టాడు పరంధామయ్య. రఘుకు డాక్టరు చెప్పినదంతా తెలుసుకొని నిట్టూర్చి, కాళ్ళు చేతులు కడుక్కొని హాల్‌లోకి రాగానే ఎదురుగా ప్లేటులో ఉన్న రెండు ఆలుగడ్డలు,రెండు టమోటాలు చూసి గతుక్కుమన్నాడు పరంధామయ్య. "ఆరగించండి మామాశ్రీ! మీ కొరకు మరిది లక్ష్మణుడు చెట్టుపుట్టలు తిరిగి తెచ్చినాడు" అన్నది జానకి. పరంధామయ్య తన రెండవ కొడుకు రమేష్ వైపు చూసాడు. అతను అప్పటికే బిక్కమొహం వేసి చూస్తున్నాడు. తను తిన్న అవే ఫలహారమును గుర్తు తెచ్చుకుంటూ. " సరే నాన్నా నువ్వెళ్ళి మేడమీద పడుకో ప్రయాణం చేసి వచ్చావు కదా! నేను చూసుకుంటాలే ఫరవాలేదు" అన్నాడు రఘు. పరంధామయ్య వెళ్లిపోయాక పడక కుర్చీలో వాలాడు రఘు. కాసేపు తరువాత ఎవరో తన భుజం మీద గోకుతున్నట్లు అని



## చీరంటేనే ఇష్టం

బాలీవుడ్‌లో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న ఊర్మిళ ఎప్పుడూ ఎంతో చలాకీగా ఉంటుంది. 'మంచి గ్లామర్ తారగా పేరు తెచ్చుకున్నాక సాదాసీదా డ్రెస్‌లేసుకోలేం కదా! అందుకే నా డ్రెస్ స్టయిలే వేరుగా ఉంటుంది. నాకు ఇష్టమైనప్పుడు మోడ్రన్ డ్రెస్‌లు పక్కన పెట్టి చక్కగా సంప్రదాయానికి పోటీచ్చేస్తాను. చీరలో చక్కగా ఇమిడిపోతాను. ఫ్రెండ్స్‌తో కలిసి ఎక్కడికెళ్లినా నేను వెరైటీగా కన్పిస్తాను. పార్టీల్లో అప్పుడప్పుడూ చీర కట్టుకుంటుంటాను' అంటోందీ భామ.

పించింది. ప్రక్కకు చూస్తే జానకి అలాగే గోకుతూ ''నాథా! నాకు ఆ లేడి పిల్లను తెచ్చిపెట్టరూ? అని అడిగింది వేలు బయటకు చూపుతూ. ''అది లేడి పిల్లకాదు జానూ కుక్కపిల్ల'' అన్నాడు రఘు. '' నాథా మీకు అన్నీ పరిహాసములే! తెచ్చెదరా! లేదా!'' గదిమింది. మహర్షి చెప్పింది గుర్తుకొచ్చి '' సరేలే! ప్రయత్నిస్తా అని బయటకు రాగానే కుక్క గేటు సందులోనుంచి దూరి పారిపోయింది. కథ ప్రకారం వెంటనే తను ఇంటికి పోకూడదు కాబట్టి ప్రక్కనే తాళం వేసి ఉన్న ఇంటి వరండాలో కూర్చు న్నాడు రఘు.

ఇక్కడ జానకి రమేష్‌ని ''లక్ష్మణా! మీ అన్న గారు వెళ్లి చాలా సమయము అయినది నీవు వెళ్ళి మీ అన్నగారిని తీసుకొని రమ్ము'' అన్నది. అలాగే వదినా! నువ్వు జాగ్రత్తగా గేటు వేసుకో, ఎవరడి గినా తీయకు'' అని చెప్పి బయటకు వచ్చాడు రమేష్. సరిగ్గా అదే సమయంలో రఘు పంపిన ముష్టివాడు వచ్చి ''అమ్మా బిక్షం వెయ్యండి తల్లీ'' అని కేకలు మొదలు పెట్టాడు. జానకి అలవాటు ప్రకారం రెండు ఆలుగడ్డలు, రెండు టమోటాలు ప్లేటులో పెట్టుకొని గేటు దగ్గరకు వచ్చింది. ''ఆ గేటు తీయమ్మ! అవి తీసుకుంటా'' అన్నాడు బిక్ష గాడు. ''ఓరి దుర్మార్గుడా! నీపన్నాగము నాకు తెలి యదా? మర్యాదగా పెట్టినవి తీసుకొని వెళ్ళు'' అని గేటు పైనుండి పెట్టింది. విషయం, భాష అర్థం కాకపోయినా ఇచ్చింది తీసుకొని వెళ్ళాడు బిచ్చగాడు. దూరం నుండి చూస్తున్న రఘు ''హ మ్మయ్య! ఆ బిచ్చగాడిని తనని తీసుకొని పొమ్మని చెప్పలేదు జానకి బ్రతికి పోయా'' అనుకున్నాడు. రఘు, రమేష్ ఇద్దరూ ఆ వరండాలోనే కూర్చు న్నారు. అంతలో జానకి తమ్ముడు చందూ లోప లికి వెళ్లడం చూసారు. వీళ్ళు పిలిచేలోపు అతను లోపలికి వెళ్ళిపోయాడు. లోపల ఏమి జరుగు తుందో అని ఇద్దరూ గేటు ప్రక్కనుండి చూసారు.

జానకి తమ్ముడు చెందుని చూసి ''హనుమా! ఇదుగో ఈ చూడామణి తీసుకెళ్ళి నా స్వామికి ఇవ్వు, వెంటనే వచ్చి నన్ను తోడ్కొని వెళ్ళమని చెప్పు'' అన్నది తన హెయిర్ క్లిప్ తీసిస్తూ. అది పట్టుకొని అయోమయంగా అటూ ఇటూ చూస్తున్న చందూని గేటు బయట నుంచి రఘు, రమేష్‌లు చేతులు ఊపి రమ్మని పిలిచారు. వెంటనే అటుగా వెళ్ళాడు చందు. అతనికి విషయమంతా వివరంగా చెప్పి నిన్న తన చెల్లెలు ఇంటికి వెళ్ళిన పిల్లలు కార్తీక్, కిరణ్‌లను తీసుకురమ్మని చందూను పంపాడు రఘు.

''అయితే కథ లంకా పట్టణం దాకా వచ్చింద న్నమాట'' అన్నాడు రఘు. ''మరి ఇప్పుడు రావ ణాసురుడు, యుద్ధం ఇవన్నీ ఎలా అన్నయ్యా'' అడిగాడు రమేష్. ''చూద్దాం! పిల్లలు రానీ కథ కట్ షాట్ చెయ్యటానికి ప్రయత్నిద్దాం'' అన్నాడు రఘు. పిల్లలు వచ్చినదాకా ఆగి వాళ్ళు రాగానే వాళ్ళకు చెవులో ఏదో చెప్పి ఇంట్లోకి పంపాడు రఘు. తరువాత కాసేపటికి రమేష్‌ని ప్రవేశపె ట్టాడు. రమేష్‌ని చూడగానే పిల్లలు వాళ్ళు తయారు చేసుకున్న విల్లులతో బాణాలు వదలటం మొదలు పెట్టారు. వాళ్ళ అమ్మ చూస్తుండగా. ఆమె బయటకు రాగానే రమేష్ ''వదినా? నువ్వా? ఎన్నాళ్ళకు నిన్ను చూసే భాగ్యం కలిగింది అదిగో! అన్నయ్యకూడా వస్తున్నాడు అనగానే రఘు గేటు తీసుకొని లోపలకు వచ్చాడు. నాన్నను చూడగానే పిల్లలు మళ్లీ చీపురు పుల్లలతో బాణాలు వదలటం మొదలు పెట్టారు. జానకి పరుగెత్తుకుంటూ వచ్చి ''ఆపండి నాయనలారా! ఆయన ఎవరనుకున్నారు మీ జనకులు'' అన్నది. బాణాలు వదలటం వరకూ నాన్న చెప్పాడు, కానీ అమ్మమాటలే అర్థం కావడం లేదు పాపం ఆ మూడు, నాలుగు తరగతులు చద వుతున్న పిల్లలకి. జానకి అని కాకుండా సీతా! సీతా! అని పిలవడం మొదలుపెట్టాడు రఘు. లెక్క ప్రకారం ఆమె కళ్ళు తిరిగి పడిపోయింది.

ఇప్పుడు ఏమి చెయ్యాలో అర్థం కాక మహ ర్షికి ఫోన్ చేసాడు రఘు. మహర్షి మెరిసే బట్టలు, కిరీటం లాంటి తీసుకొని వచ్చాడు క్షణాల్లో అవి తగిలించి రఘు రూపాన్ని మార్చేసారు, చందు , రమేష్. అందరినీ ప్రక్కకు తీసుకెళ్ళాడు మహర్షి. ఇక రఘు మొదలు పెట్టాడు ''దేవీ! దేవీ! ఒకసారి ఇటు చూడు (జానకి కళ్ళు తెరిచింది) నేను! నీ నాథుడను! శ్రీ మన్నారాయణుడను! దేవీ! సీత గానీ అవతారము ముగిసినది! నా చేయి అందుకొ నుము! మనము వైకుంఠమునకు ఏగెదము అని చెయ్యి చాపాడు. జానకి చిన్నగా లేచివచ్చి రఘు చెయ్యిపట్టుకొని అతనిపై వాలి కాసేపు సొమ్మసి ల్లింది.

నిద్ర లేచి కూడా ఇప్పటి దాకా పైనే కూర్చున్న పరంధామయ్య, వీధిలో గేటు ప్రక్కన తొంగి చూస్తున్న రమేష్, చందు, పిల్లలు వచ్చారు. అంద రినీ చూసి ఆశ్చర్యపడింది జానకి ''శలవలు కదమ్మా చూసి వెళదామని వచ్చా'' అన్నాడు పరంధామయ్య. రఘు పిల్లల్ని చూపించి ''వీళ్ళెవ రు'' అని అడిగాడు ''అదేమిటండీ అలా అడుగు తారు? వీళ్ళు మన కార్తీక్, కిరణ్ అన్నది జానకి. హమ్మయ్య అనుకున్నాడు రఘు.

''అన్నయ్యగారూ! మీరెప్పుడొచ్చారు? అన్నది జానకి మహర్షిని చూసి. ''ఇప్పుడేనమ్మా వీడితో పనుండి వచ్చా'' అన్నాడు మహర్షి. '' ఉండండి కాఫీ తీసుకొని వస్తా'' అని లోపలకు వెళ్లింది జానకి. 'థాంక్యూ రా మహర్షి! హడలి చచ్చానను కో'' అన్నాడు రఘు. ''నువ్వు అదృష్టవంతుడి విరా! జానకి స్వతహాగా సున్నితమైన వ్యక్తి కాబట్టి సీతమ్మ వారిని ఆవహించుకుంది, అదే కనక దుర్గని ఖాయం చేసుకొని ఉంటే భలే ఉండేది మన పని అన్నాడు మహర్షి నవ్వుతూ.

★

